## పాఠము-38

# అల్లాహ్‌చే పవిత్రము అనబడిన వాటిని నిషేధించుట మత గురువులను ప్రభువుగా చేసుకొనుట

హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హుమా) ఈ విధముగా పేర్కొన్నారు: "మీపై రాళ్ళవర్షం కురిసే సమయం ఆసన్నమైనది. నేను మీకు ప్రవక్త ప్రబోధనలు వినిపించుచున్నాను. మీరే దానికి వ్యతిరేకంగా అబూ బకర్, ఉమర్ (రజి అల్లాహు అన్హు)గారు చెప్తున్నారు అని పలుకుతున్నారు."

ఇమాం అహ్మద్ బిన్ హంబల్ (రహ్మతుల్లాహ్ అలైహ్) ఈ విధముగా తెలిపారు: "నాకు వారిపై ఆశ్చర్యము కలుగుచున్నది." హదీసు ఆధారము నిజమైనదని తెలిసి కూడా సుఫ్యాన్ సౌరి యొక్క అభిప్రాయముపై నడుచు చున్నారు. అల్లాహ్ ఈ విధముగా ఉపదేశించెను:

فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ

أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾

**"దైవప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించువారు తాము ఏవైనా బాధల్లో చిక్కుకుపోతామే మోనని, ఏదైనా శిక్ష అవతరిస్తుందేమోనని భయపడవలెను."** ***(24:63)***

"ఫిత్నా" అంటే తెలుసా? షిర్క్. ఎవరైతే ప్రవక్త మాటలను ఉల్లంఘించునో అతని మనస్సులో దుష్టము రేగుట వలన అతడు నాశనమైపోవును.

హజరత్ అదీ బిన్ హాతిం (రజి అల్లాహు అన్హు) ప్రవక్త (సఅసం) ఈ వాక్యము పఠించుచున్నప్పుడు విన్నారు:

اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِّن دُونِ اللَّهِ

وَالْمَسِيحَ ابْنَ مَرْيَمَ وَمَا أُمِرُوا إِلَّا لِيَعْبُدُوا
إِلَٰهًا وَاحِدًا لَا إِلَٰهَ إِلَّا هُوَ سُبْحَانَهُ عَمَّا يُشْرِكُونَ ﴿٣١﴾

**"వారు అల్లాహ్‌ని కాదని తమ పండితులను, తమ సన్యాసులను తమ ప్రభువుగా చేసుకున్నారు. మరియమ్ కుమారుడు మసీహ్ (అలైహి స్సలాం)ను కూడా! వాస్తవానికి ఒకే దేవుడిని తప్ప మరెవరి దాస్యాన్ని చేసే ఆజ్ఞ వారికి ఇవ్వబడలేదు. అల్లాహ్ తప్ప ఆరాధనకు ఎవ్వరూ అర్హులుకారు. ఆయన పరిశుద్ధుడు. వారు కల్పించు భాగస్వాములకు అతీతుడు." (9:31)**

ఈ ఆయతులు విని నేను "మేము పండితులు, సన్యాసులను ఆరాధించేవారము కాదు" అన్నాను. అప్పుడు ప్రవక్త (సఅసం) ఈ విధముగా జవాబు పలికెను. "మీరు అల్లాహ్ హలాల్ చేసిన వాటిని వారి మాటలపై నిషేధించలేదా? అల్లాహ్ నిషేధించిన వాటిని వారి మాటలపై హలాల్ చేసుకోలేదా?" అప్పుడు ఆయన "అవును" అని పలికిరి. అప్పుడు ప్రవక్త (సఅసం) 'ఇదే వారిని ఆరాధించుట' అని పలికారు. *(ముస్నద్ అహ్మద్, సునన్ తిర్మిజి)*

## దీనిలో 5 ప్రకరణములు కలవు

1. వాక్యము (24:63) భావము (ప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించిన వారు భయపడవలెను) తెలుపబడెను.
2. వాక్యము (9:31) భావము (దానిలో పండితులను, సన్యాసులను ప్రభువుగా చేసుకొనుట గురించి) తెలిపెను.
3. "ఆరాధన అంటే ఒక్క ప్రార్థనయే కాదు. ఆరాధన అంటే విధేయత చూపుట, ఆజ్ఞలను పాటించుట" అని హజరత్ హాతిం (రజి అల్లాహు అన్హు) హదీసులో తెలుపబడింది.
4. ప్రవక్త ప్రవచనమునకు వ్యతిరేకముగా ఎవరి ప్రవచనమూ ఆమోద యోగ్యము కాదని స్పష్టపరచబడెను. హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి), హజరత్ అబూబకర్ (రజి), హజరత్ ఉమర్ (రజి), ఇమామ్ అహ్మద్ (రహ్మ)మరియు సుఫ్‌యాన్ సౌరి పేర్లను ప్రస్తావించుటను నిరాకరించెను.

5. ప్రస్తుత కాలములో ప్రజలు తమ పండితుల ఆరాధనను అన్నింటికంటే ఉత్తమమైన సత్కార్యమని భ్రమలో పడివున్నారు. దీనిని విలాయత్ (పూచి) అనబడుతుంది. అదే విధముగా విద్య, శాస్త్రజ్ఞుల పేరుతో విద్యావంతు లను కూడా ఆరాధించుచున్నారు. చివరికి వ్యవహారం చెడి అవిద్యా వంతుల ఆరాధన కూడా జరుగుచున్నది. వీటన్నింటి నుండి వారించబడినది. ఇవన్నీ షిర్క్ పనులే.